# 1,116 రూపాయిల బహుమతి పొందిన కథ



## అపరిణిత వేటలో

-సి.ఎస్.వర్మ

రోడ్డు మీద నడుస్తూ వెళ్తున్న దాన్ని కుడి వైపు సందడి విని పించి అటు తిరిగాను. ఇంటికి కొత్తగా వేయిం చిన సున్నాలు, ద్వారా లకు మామిడి తోరణాలు, ముంగిటిలో ముత్యాల ముగ్గులు, గడపకు పసుపు కుంకుమలు, వాకిట్లో పెళ్ళి పందిరి... చూడగానే తెల్సి పోతోంది అదో పెళ్ళి ఇల్లని. చూద్దాం కదాని నేనూ లోప లికి వెళ్ళాను.

మొగ పెళ్ళివారు ఎవరి గురించో ఎదురు చూస్తుంటే ఆడ పెళ్ళివారు హడావిడి పడిపోతున్నారు. నన్ను చూడగానే ఎందుకో పెళ్ళికొడుకు కన్నులు మెరిశాయి. వెళ్ళి, పెళ్ళి కూతురి తండ్రనుకుంటా, అతనితో ఏదో చెప్పాడు. పాపం ఆ తండ్రి మొహం వివర్ణమైంది. ఆందోళనగా కూతురి వైపు చూశాడు. తరువాత మెల్లిగా నా వైపు వచ్చాడు. అతని కళ్ళలో కన్నీళ్ళు. నా వైపు దీనంగా చూస్తూ నాక్కాబోయే అల్లుడికి నా కూతురికన్నా నీవే ఎక్కువగా నచ్చా వట, తనతో రావడానికి నువ్వొప్ప కుంటేగాని మెడలో తాళి కట్టనం టున్నాడు, నీవే నా కూఘురి జీవితం కాపాడు తల్లీ" అంటూ నా చేతులు పట్టుకున్నాడు.

ఏం చేయాలో తోచక పెళ్ళి కూతురి వైపు చూశాను. ముఖం చంద్రబింబంలా వుంది. కానీ కళ్ళల్లో గంగ కాపురమున్నట్టుంది. నే కాదంటే బయటకి దూకడానికి సిద్ధంగా వుంది.

పెళ్ళికొడుకు వైపు చూశానోసారి. అతనికన్నా అడివిలో ఎలుగుబంటి నయమనిపించింది. అతని కళ్ళు నా వైపు కాంక్షగా చూస్తున్నాయి. ఆ చేతులు నన్నందుకోవాలన్న ఆత్ర తలో ముందుకు వస్తున్నాయి. పెళ్ళి కూతురి తండ్రివైపు చూశాను. నేను కాదంటే అతనక్కడే గుండాగి మర

ణించేటట్టున్నాడు. ఏం చేయాలో తెలియడం లేదు? ఆఖరికి పెళ్ళి కూతురి కళ్ళలోని గంగను నా కళ్ళల్లోకి ఆహ్వానిస్తూ 'అలాగేనని' ఒప్పకున్నా. పెళ్ళికొడుకు కళ్ళువిజయగర్వంతో, చీకటిలో పిల్లికళ్ళలా మెరుస్తున్నాయి. అలా ఆమెతోపాటు అత్తింటికి బయలుదేరా ఆమెకు సవతిలా!

కొన్నాళ్ళ వరకు అక్కడ ఇద్దరం బాగానే వున్నాం. ఆ తరువాతే ఆమెకు కష్టాలు ప్రారంభమయ్యాయి. క్షణమొక గండంలా, నిమిషమొక మృత్యువులా మారింది ఆమె బ్రతుకు. మూడు పూటల అన్నం తిన్నా తినకపోయినా, తన్నులు మాత్రం తినక తప్పడం లేదు. నీళ్ళు తాగినా తాగకపోయినా కన్నీళ్ళు మాత్రం తాగక తప్పడం లేదామెకు. వీటన్నిటికి

ప్రపంచం మొత్తంమీద ఉత్పత్తి అయ్యే ఉప్పులో 5 శాతం మాత్రమే మనం తినే ఆహార పదార్థాలలో రుచికోసం వినియోగిస్తున్నాం! పారిశ్రామిక రంగంలో ఈ ఉప్పు 14 వేల ఉత్పత్తులకు ఉపయోగింపబడుతోంది!

— పద్మ కేశవమూర్తి

కారణం నేనే. నా విషయంలోనే ఆమెకన్ని కష్టాలు. ఆమెనలా చూస్తుంటే జాలేస్తుంది. తన కష్టాలకు కారణం నేనేనని తెలిసినా ఏనాడూ నన్ను పల్లెత్తు మాటన లేదు. నేనామెకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నాను.

అలా సంవత్సర కాలం గడిచింది. గడిచిన కాలంలోని ప్రతి క్షణం ఆమెకు నరకాన్నందించింది. అందమైన ముద్దబంతి పూవు రేకులూడి కాండంగా మిగిలిపోయింది. ఆ రోజు ఆమె ఎంత ప్రార్థిస్తున్నా దీనంగా ఏడుస్తున్నా కాళ్ళు పట్టుకొని ప్రాధేయపడినా అతను వినకుండా ఆమెను 'అగ్ని'కి ఆహుతిచ్చాడు. మళ్ళీ నా విషయంలోనే.

నాకేం చేయాలో పాలుపోలేదు. ఆ అమ్మాయి తరపు వాళ్ళందరూ వస్తున్నారు. నా గురించి అసహ్యంగా చెప్పకుంటున్నారు. నాకు నవ్వొచ్చింది. అందరూ నా గురించి అసహ్యంగా (పైకి) మాట్లాడుతారు. నన్నే కోరతారు.

నాకింకా అక్కడ వుండబుద్ధి కాలేదు. ఎప్పుడైతే ఆమె ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసాయో ... అప్పుడే నా కక్కడ విముక్తి లభించింది. అందుకే మళ్ళీ ఒంటరిగా బయలుదేరాను.

మరో అపరిణత వేటలో... ...

ఇంతకీ నెనెవరో చెప్పలేదు కదూ! నేనేనండీ 'కట్న పిశాచిని'.

the sett

